సంపూర్ణ వ్యక్తిత్వ వికాసాన్ని పెంచుకోవాలి

● మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి

విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్, నవంబర్ 14: చదువుతోపాటు సంపూర్ణ వ్యక్తిత్వ వికాసాన్ని పెంచుకోవాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. కలెక్టరేట్‌లో మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధులు శాఖ ఆధ్వర్యంలో గురువారం జాతీయ బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 8నుంచి 14వ తేదీ వరకు నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు కలెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం బాలలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. రెడ్‌క్రాస్ సొసైటీ అనాథ శరణాలయం సన్నిధి విద్యార్థుల యోగా విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, కంపాక్స్ బాక్స్‌తో కూడిన 300 కిట్‌లను కలెక్టర్ ద్వారా అందజేశారు. సమావేశంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ నయీ ముద్దీన్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్స్, జువెనైల్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ గ్రేస్సీ, రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్, సీనియర్ సిటిజెర్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు పాల్గొన్నారు.

ఫుల్ ప్రూఫ్ పద్ధతిలో..

ఫుల్ ప్రూఫ్ పద్ధతిలో గ్రూప్–3 పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. గురువారం రాత్రి కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, అదనపు ఎస్పీ రాములుతో కలిసి పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఇంటర్మీడియట్ అధికారిణి కౌసర్‌జహాన్, ఎంవీఎస్ ప్రిన్సిపాల్ పద్మావతి పాల్గొన్నారు.

ఇంగ్లిష్ భాషపై పట్టు సాధించాలి

కంసాన్‌పల్లిలో మట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

● పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

ధన్వాడ, నవంబర్ 14: విద్యార్థులు భవిష్యత్ కోసం ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద కుర్వవాడ, కంసాన్‌పల్లి పాఠశాలల విద్యార్థులు బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భాంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఆంగ్లం మట్లాడి చక్కని షోను ప్రదర్శించడం అభినందనీయమన్నారు. మతృభాషపై మమకారం ఉండాలని, ఆంగ్ల భాషపై కూడా పట్టుసాధిస్తే విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలను కలెక్టర్ వీక్షించారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు కలెక్టర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంవో విద్యాసాగర్, సెక్టోరియల్ అధికారి శ్రీనివాసులు, తాసీల్దార్ సింధుజా, ఆర్ఐ మల్లేశ్, ఎంపీడీవో సాయిప్రకాశ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కురుమూర్తిస్వామి సన్నిధిలో టీఎస్ చీఫ్ ఇంజనీర్

స్వామివారిని దర్శించుకుంటున్న టీఎస్ చీఫ్ ఇంజనీర్ మోహన్ నాయక్

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట),నవంబర్ 14: చింతకుంట మండలంలోని అమ్మాపూర్ సమీపంలో పేదల తిరుపతిగా పేరు గాంచిన కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా గురువారం రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ ఈఎన్‌సీ మోహన్‌నాయక్ దంపతులతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, పూజల అనంతరం శాలువాతో సన్మానించి వేద మంత్రాలతో ఆశీర్వదించారు. స్వామివారి గుట్టపైకి 110 కోట్లతో ఘాట్‌రోడ్డు మంజూరైన సందర్భంగా ఘాట్‌రోడ్డు మ్యాప్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, కమిటీ సభ్యులు భాస్కరాచారి, ఉంద్యాలశేఖర్, శ్రీధర్ రెడ్డి, రాములు, మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

పరదేశినాయుడికి ఘననివాళి

నివాళులరిపస్తున్న ఎస్పీ జానకి, పోలీసు అధికారులు

మహబూబ్‌నగర్, నవంబర్ 14: జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం స్వర్గీయ ఎస్పీ పరదేశి నాయుడు వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటం ఎస్పీ జానకి ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీసు అధికారులు నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పరదేశి నాయుడు విధినిర్వహణలో చూపిన ధైర్యం ప్రతి పోలీసుకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆయనతోపాటు ఇతర పోలీసు సిబ్బంది అమరవీరుల త్యాగాలకు గౌరవ సూచకంగా ప్రత్యేక పుష్పాంజలి అర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాములు, ఏఆర్ ఏఎస్పీ సురేశ్‌కుమార్, వర్టికల్ డీఎస్పీ సుదర్శన్, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, ఏవో రుక్మిణి, పోలీసు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య, సీసీ రాంరెడ్డి, పీఆర్‌వో శ్రీనివాస్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

పాస్‌పోర్టు పోయినది
నేను సవారి అంజన్న S/o సవారి దాసప్ప, వయస్సు 48, నివాసం: H.No: - 1- 71 కాజీపూర్ గ్రామము, కోయిలకొండ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా. నా యొక్క Passport No:- A5289712, తేది: 10-10-2024 రోజున మా ఇంటి నుండి జిరాక్స్ సెంటర్‌కు వెళ్ళుతుండగా మార్గమధ్యలో పడిపోయినది ఎంతకు వెతికినా దొరకలేదు. కావున ఎవరికైనా దొరికినచో ఈ క్రింది సెల్ నెంబర్ కి సంప్రదించండి
9492169249

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఘనంగా జాతీయ బాలల దినోత్సవం

- *జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటం వద్ద ఉపాధ్యాయులు, విద్యార్థుల నివాళి*
- *విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు, బహుమతుల ప్రదానం*
- *నెహ్రూ వేషధారణలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు*

జాతీయ బాలల దినోత్సవాన్ని మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత మొదటి ప్రధాని చాచా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ ఆయా పాఠశాలల్లో విద్యార్థుల వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు నెహ్రూ వేషధారణలో పాల్గొని ఆకట్టుకొన్నారు.

బాదేపల్లి బాలుర పాఠశాలలో..

జడ్చర్ల, నవంబర్ 14: బాదేపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం మండల న్యాయ విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్చర్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగయ్య జవహర్‌లాల్‌నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచపోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో రాధాకృష్ణ, యోగేశ్వర్, మాలిక్, పురుషోత్తం, రాములు, ప్రశాంత్, ఎంఈవో మంజూలాదేవి, హెచ్‌ఎం చంద్రకళ తదితరులు ఉన్నారు.

అనురాగిణి రక్షిత నిలయంలో..

పట్టణంలోని అనురాగిణి రక్షిత నిలయంలో గురువారం బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకొని సంస్కార భారతి రాధాకృష్ణ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

నవాబ్‌పేట మండలంలో..

నవాబ్‌పేట, నవంబర్ 14: నవాబ్‌పేట, యన్మన్‌గండ్ల, కొల్లూరు, ఇప్పటూర్, కారుకొండ, లింగంపల్లి, చౌడూర్, పోమాల ఉన్నత పాఠశాలల్లో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పోమాల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని శాంత త్రోబాల్ పోటీల్లో జిల్లా స్థాయికి ఎంపికైన సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాల, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంలు నాగ్యానాయక్, వనజ, వెంకట్రాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కౌకుంట్ల, సీసీకుంట మండలాల్లో..

దేవరకద్ర రూరల్: నవంబర్ 14: కౌకుంట్ల, సీసీకుంట మండలాల్లో పాఠశాలల్లో గురువారం బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా ఆటపాటలల్లో పాలు పంచుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నసీమున్నీసా బేగం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నారాయణపేట మండలంలో..

నారాయణపేట రూరల్, నవంబర్14: మండలంలోని జాజాపూర్, కొల్లంపల్లి, కోటకొండ, శేర్నపల్లితోపాటు పట్టణంలోని గ్రౌండ్, బాలికల ఉన్నతపాఠశాల, మార్కెట్‌లైన్, పీహెచ్‌ఈఎస్ తదితర పాఠశాలల్లో గురువారం బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అలరించారు.

బాలకేంద్రంలో బహుమతుల ప్రదానం

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు డీఈవో అబ్దుల్‌గని, స్త్రీవైద్యని పూజారాలు గీత విశ్వనాథ్, జనరల్ ఫీజిషియన్ కార్తీ హాజరై విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. అలాగే విద్యార్థుల చేత కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో డీవీఎం హెచ్‌ఎం నారాయణ, బాలకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణ మండలంలో..

కృష్ణ, నవంబర్ 14: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

భూత్పూర్ మండలంలో..

భూత్పూర్, నవంబర్ 14: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. మండలంలోని న్యూఎరా హైస్కూల్, సాహితీ, వివేకానంద విద్యాలయాలల్లో చిన్నారులు వివిధ స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో హాజరై ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్లు క్రాంతికుమార్, నర్సింహులు, సత్యనారాయణ పాల్గొన్నారు.

దేవరకద్ర మండలంలో..

దేవరకద్ర, నవంబర్ 14: మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. మండలంలోని వెంకటాయపల్లిలో విద్యార్థులకు వివిధ రకాల ఆటలపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాదేపల్లిలో బహుమతులను అందజేస్తున్న సభ్యులు

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

ఊట్కూర్, నవంబర్ 14: మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో గురువారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎడవెల్లి యూపీఎస్‌లో ఉప్పరి హన్మంతు జ్ఞాపకార్థం ఆయన కుమారులు రాజు, శేఖర్ 200 మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్లను వితరణ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కల్పన, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బ్లైండ్ పాఠశాలలో..

పాలమూరు, నవంబర్14: జిల్లా కేంద్రంలోని అంధుల పాఠశాలలో గురువారం లయన్స్‌క్లబ్ ఆఫ్ సుప్రభాత్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ అశోక్‌కుమార్‌యాదవ్, కార్యదర్శి గోవర్ధన్, జోనల్ చైర్మన్ రాములు, ప్రెసిడెంట్ ప్రసాద్, సెక్రటరీ సుదర్శన్ యాదవ్, కోశాధికారి బుచ్చిబాబు పాల్గొన్నారు.

టై, బెల్టులు అందజేత

మిడ్జిల్, నవంబర్14: బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామానికి చెందిన మల్లికార్జున్‌రెడ్డి విద్యార్థులకు టై, బెల్ట్, ఐడీ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలోహెచ్‌ఎం విజయ, ఉపాధ్యాయురాలు వెంకటేశ్వరమ్మ, గ్రామపెద్దలు, జంగయ్య, జైపాల్‌రెడ్డి, వెంకటయ్య, శివారెడ్డి, నిరంజన్, నర్సింహ, ప్రహ్లాదరెడ్డి, జయరాజు, విక్రమ్‌రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మరికల్ మండలంలో..

మరికల్, నవంబర్ 14: మండలంలోని ఆయా పాఠశాలల్లో బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో కేక్‌ను కట్ చేశారు. తీలేరు పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన నిజాయితీ పెట్టెను ఎంఈవో మనోరంజని ప్రారంభించారు. విద్యాదార్థులకు క్రీడా, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

దామరగిద్ద మండలంలో..

దామరగిద్ద, నవంబర్ 14: మండంలోని కానుకుర్తి పాఠశాలలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా 'బేటీ బచావో– బేటీ పడావో'పై విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అన్నపూర్ణ, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ నర్సింహ, జెండర్ స్పెషలిస్ట్ అనిత, నరేశ్ పాల్గొన్నారు.

మక్తల్ మండలంలో..

మక్తల్ నవంబర్ 14: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధానీ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ, తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించారు. అలాగే లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గంజిలోని నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించినట్లు లైన్స్ క్లబ్ మక్తల్ బీమా అధ్యక్షుడు రవిచారి తెలిపారు.

అల్లీపూర్‌లో బాలల దినోత్సవ వేడుకలు

పేటలో బహుమతులు అందజేస్తున్న డీఈవో అబ్దుల్ గనీ

ముదుమాల్‌లో పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

వెయిట్ లిఫ్టింగ్‌లో మక్తల్ విద్యార్థినికి రజతం

మక్తల్, నవంబర్ 14; స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పోటియాలలో నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్ 71 కేజీల విభాగంలో మక్తల్‌కు చెందిన వడ్ల గోవిందు కుమార్తె వడ్ల జాహ్నవి సిల్వర్ మెడల్‌తో సత్తా చాటినట్లు కోచ్ సంపత్ కుమార్ తెలిపారు. జాహ్నవి హైదరాబాద్‌లోని హకీంపేట స్పోర్ట్స్ స్కూల్లో విద్యనభ్యసిస్తుందని వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో శిక్షణ పొందుతుండగా జాహ్నవిని స్పోర్ట్స్ స్కూల్ సిబ్బంది తోపాటు తల్లిదండ్రులు, బంధువులు అభినందించారు.

రజతంతో జాహ్నవి

సద్వినియోగం చేసుకోవాలి: డీఏవో

మిడ్జిల్, నవంబర్ 14: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్ అన్నారు. గురువారం మండలంలోని మున్ననూర్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏవో సిద్ధార్థ, ఏఈవో అశ్రఫాతిమా, సొసైటీ శేఖర్, నాయకులు మల్లికార్జునరెడ్డి, రైతులు వెంకటయ్య, రవి, జోగు చెన్నమ్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేను వేగవంతం చేయాలి

● నారాయణపేట ట్రైనీ కలెక్టర్ గరిమనరుల

మరికల్, నవంబర్ 14: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేను వేగవంతం చేయాలని నారాయణపేట ట్రైనీ కలెక్టర్ గరిమనరుల సూచించారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మటట్లాడుతూ.. తప్పులు లేకుండా ప్రజలు ఇచ్చే సమాచారాన్ని ఎన్యుమరేటర్లు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రజలు కూడా సర్వే అధికారులకు వివరాలు చెప్పాలన్నారు. రోజుకు ఎన్ని ఇండ్లు సర్వే చేస్తున్నారని ఎంపీడీవోను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కొండన్న, ఎంపీవో పావని, పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డిపాల్గొన్నారు.

మరికల్‌లో పరిశీలిస్తున్న శిక్షణ కలెక్టర్ గరిమనరుల

అంధుల పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 14: పట్టణంలోని పిల్లలమర్రి రోడ్‌లో ఉన్న ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల, కళాశాలలో గురువారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రఘుపతిరావు అంధుల హక్కులు, చట్టాలపై వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ యోగేశ్వర్‌రాజ్‌యాదవ్, అసిస్టెంట్ మల్లారెడ్డి, ప్రిన్సిపాల్ రాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మూడో అదనపు జూనియర్ సివిల్ జడ్జి నిహారిక

పోలీసులైన్ ఉన్నత పాఠశాలలో..

బాలల దినోత్సవం సందర్భంగా పోలీసులైన్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి నిహారిక బాలకార్మిక నిర్మూలన చట్టాలు, మహిళ హక్కులపై వివరించారు. పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జయశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సారా తయారీ నిందితుల అరెస్టు

● 7క్వింటాళ్ల బెల్లం, 20కేజీల నవసాగరం సీజ్

మహబూబ్‌నగర్, నవంబర్ 14: జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో డీసీఎంలో నాటుసారా తయారీకి వినియోగిస్తున్న 7క్వింటాళ్లనల్ల బెల్లం, 20 కేజీల నవసాగరంతోపాటు నాటుసారాను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు పట్టుకొని నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించున్నట్లు మహబూబ్‌నగర్ ఎక్సైజ్ సీఐ వీరారెడ్డి తెలిపారు. సీఐ కథనం ప్రకారం.. గురువారం తెల్లవారుజామున 4గంటలకు మహబూబ్‌నగర్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బైపాస్‌లో వాహనాల తనిఖీ చేస్తుండగా మహబూబ్‌నగర్ చెందిన సాయిరాం పార్సిల్ సర్వీస్‌కు చెందిన డీసీఎంను తనిఖీ చేయగా.. కిరణా దుకాణానికి చెందిన వస్తువులతోపాటు నాటుసారా తయారీకి ఉపయోగించే వస్తువులు కనిపించాయి. బెల్లం, నవసాగరం కూడా ఉన్నట్లు గుర్తించారు. బెల్లం, నవసాగరానికి తప్పా మిగతా వస్తువులకు రశీదులు ఉండగా.. ఎలాంటి రశీదులు లేకుండా తరలిస్తున్న బెల్లం తోపాటు నవసాగరాన్ని సీజ్ చేశారు. వాహన డ్రైవర్ దండగుల మహేశ్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా బెల్లం, నవసాగరంను టీడీగుట్టకు చెందిన దండుగుల రాములు, హన్వాడకు చెందిన రాజు ఆర్డర్‌పై హైదరాబాద్ నుంచి తీసుకొచ్చినట్లు తెలిపారు. వీటిని ముడిపదార్థంగా వాడి నాటుసారా తయారు చేస్తున్నట్లు చెప్పినట్లు సీఐ తెలిపారు. ఈ ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. తనిఖీలో మహబూబ్‌నగర్ సీఐలు శారద, వీరారెడ్డి, ఎస్సైలు సృజన్, సుధాకర్‌రెడ్డి, మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

నిందితులను అరెస్ట్ చేసిన ఎక్సైజ్ అధికారులు

ఐసీటీతో పీయూ ఎంవోయూ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 14: ఐసీటీ అకాడమీతో పాలమూరు యూనివర్సిటీ ఎంవోయూ కుదుర్చుకున్నట్లు వీసీ శ్రీనివాస్ తెలిపారు. గురువారం హైదరాబాద్‌లో తమిళనాడు ఐటీ మినిస్టర్ త్యాగరాజన్ సమక్షంలో కుదుర్చుకున్న ఈ ఒప్పందం మేరకు ఐసీటీ అకాడమీలో ప్యాకల్టీకి ఇన్‌ఫర్‌మేషన్ అండ్ కమ్యూనికేషన్ స్కిల్స్‌పై శిక్షణ ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో పీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ చెన్నప్ప, ఓఎస్డీటూ వీసీ మధుసూదన్‌రెడ్డి, ఐటీసీ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం



బహుమతి అందుకుంటున్న విద్యార్థిని

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 14: జిల్లా కేంద్రంలోని రెయిన్‌బో ఉన్నత పాఠశాలలో గురువారం రెయిన్‌బో రంగోత్సవం–2024 బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ న్యాయవాది బెక్కెం జనార్దన్, కరస్పాండెంట్ మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్ ప్రతిభ హాజరై ఈనెల 3న నిర్వహించిన రెయిన్‌బో రంగోత్సవం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ మమత, వైస్ ప్రిన్సిపాల్ నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలి

మాగనూల్, నవంబర్ 14: విద్యార్థులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని ఎంఈవో మురళీధర్ రెడ్డి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌తో పాటు కొల్పూర్, వడ్వాట్, అడవిసత్యారం, మందిపల్లి, నేరడగం, ఉజ్జలి, బైరంపల్లి పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి హెచ్‌ఎంలు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఇందిరమ్మ, మాజీ సర్పంచులు మండల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

చంద్రశేఖర్(ఫైల్)

మిడ్జిల్, నవంబర్ 14: గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతిచెందిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ముచ్చర్లపల్లికి చెందిన చంద్రశేఖర్(28) జడ్చర్లలోని ఓ కంపెనీలో ఉపాధి నిమిత్తం బైక్‌పై వెళ్తున్నాడు. మిడ్జిల్ మండల కేంద్రంలోని కల్వకుర్తి–జడ్చర్ల ప్రధాన రహదారిపై కేజీబీవీ ఎదుట లారీ బైకును బలంగా ఢీకొనడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని జడ్చర్ల దవాఖానకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పోస్ట్‌మార్టం అనంతరం కుటుంబ సభ్యులను అప్పగిస్తామని తెలిపారు.

జాతీయస్థాయి కబడ్డీ పోటీలో సత్తాచాటాలి

మహబూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 14: జాతీయస్థాయి కబడ్డీ పోటీలో అంతర్ జిల్లాల క్రీడాకారులు సత్తా చాటాలని ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పాపిరెడ్డి పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లో ఈనెల 16వతేదీనుంచి 20వ తేదీ వరకు జరిగే ఎస్‌జీఎఫ్ జూనియర్ స్థాయి అండర్–17 విభాగం బాలికలు 14 మంది గురువారం జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు తరలివెళ్లారు. అంతర్ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులను బాయ్స్ కళాశాలలో ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు పాపిరెడ్డి, శారదాబాయి, ఏఎంవో శ్రీనివాస్, పేట టీఎస్ జగన్ మోహన్ గౌడ్, కోచ్ శివానీ, కుర్మయ్య అభినందించారు.

పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

నందిని, గంగ, కావేరి, శివమణి మహబూబ్‌నగర్, సోనాలి, స్వార్తిక ఆదిలాబాద్, హనీ, మైత్రి ఖమ్మం, అఫ్షా, పూజ నల్లగొండ, సాక్షి రంగారెడ్డి, వందన కరీంనగర్ ఎంపికయ్యారు.

అథ్లెటిక్స్‌లో పతకాలు సాధించాలి

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో ఉమ్మడి జిల్లా క్రీడాకారులు పతకాలు సాధించాలని డీవైఎస్‌వో శ్రీనివాస్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి శారదాబాయి పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో నేటినుంచి జరిగే ఎస్‌జీఎఫ్ అండర్–14 విభాగం రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఉమ్మడి జిల్లా నుంచి 36 మంది బాల, బాలికలు గురువారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా స్టేడియం మైదానంలో శ్రీనివాస్, శారదాబాయి, బాలరాజు అభినందించారు.

వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

దామరగిద్ద, నవంబర్ 14: మండంలోని విఠలాపూర్ పాఠశాల విద్యార్థిని శిరీష అండర్–14 విభాగంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు వేణుగోపాల్ తెలిపారు. ఈనెల 13వ తేదీన ధన్వాడ పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభకనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైందని, ఈనెల 16న మెదక్ జిల్లాలో జరుగబోయే పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని గురువారం హెచ్‌ఎం ఆశన్న, ఉపాధ్యాయుడు ఏఎ షన్‌రెడ్డి, గ్రామస్తులు అభినందించారు.

కబడ్డీ క్రీడాకారులను అభినందిస్తున్న పాపిరెడ్డి, శ్రీనివాస్

విఠలాపూర్ విద్యార్థినిని అభినందిస్తున్న హెచ్‌ఎం